THE HINDU
Online edition of India's National Newspaper
Thursday, Mar 12, 2009

# ‘Rupture’ in heart closed in rare procedure

Special Correspondent



**NRI Medical College Hospital’s chief cardiologist K. Gopala Krishna giving details of a procedure adopted to treat a rare heart disease in Vijayawada on Wednesday. The patient is at extreme left.**

VIJAYAWADA: Interventional cardiologists of NRI Medical College Hospital have closed a “rupture in the Valsalva sinus” using a ‘nitonol’ (Nickel Titanium Naval Ordnance Lab) device in the heart of a patient suffering from Interstitial Lung Disease (ILD) without performing the traditional surgery. The hole was closed by introducing the device using a catheter sent into the heart through an artery from the thigh.

Interventional cardiologist and chief of the cardiology department K. Gopala Krishna, addressing a press conference here on Wednesday, said the 36-year-old patient was diagnosed with what was known as RSOV (ruptured sinus of Valasalva) aneurysm, a holed between an Aorta arising from the heart and one of the four chambers (the right Atrium). The “device closure” was the first of its kind in Coastal Andhra, he claimed.

He said traditionally such holes were closed by major surgery lasting five to six hours where the patient was under general anaesthesia and cardio-pulmonary bypass requiring blood transfusion.

## Closing device

But the white cardholder P. Srinivas from Ongole was diagnosed with ILD and could not be put under general anaesthesia. After carefully reviewing the situation, it was decided that the hole be plugged with a closing device. Dr. Gopala Krishna said not all ruptures in the heart could be closed with a device. Unless the hole had a strong rim, the device would not sit in place, he said.

Assistant professor M. Ravi Chandra said a technical paper would be submitted on the rare procedure at the convention for interventional cardiologists at Hyderabad soon. Since the ailment was rare, it was not covered under the Arogyasri scheme, but the NRI hospital management was gracious enough to waive all procedural charges. The device called a ‘cocoon’ was donated by Vascular Concepts, the firm marketing it in India, Dr. Gopala Krishna said. He said NRI Hospital had a team of six interventional cardiologists, two of them had undergone training in Australia.

# ‘ఎన్‌ఆర్‌ఐ’లో అరుదైన చికిత్స

## ‘డివైస్ క్లోజర్’తో గుండె రంధ్రం మూసివేత

లబ్బీపేట, న్యూస్‌లైన్:

మంగళగిరి ఎన్‌ఆర్‌ఐ హార్ట్ సెంటర్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌లో గుండె జబ్బుతో బాధపడుతున్న వ్యక్తికి అరుదైన చికిత్స చేశారు. ఎటువంటి శస్త్రచికిత్స నిర్వహించకుండా ‘డివైస్ క్లోజర్’ చికిత్స (చొక్కా గుండీ సైజులో ఉండే పరికరం) ద్వారా గుండెకు ఉన్న రంధ్రాన్ని మూసివేసినట్లు ఆస్పత్రి కార్డియాలజీ విభాగం అధిపతి డాక్టర్ కె.గోపాలకృష్ణ చెప్పారు. బుధవారం నగరంలోని హోటల్ డీవీ మనార్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. ఇప్పటివరకూ గుండెలో రధ్రంపడితే శస్త్రచికిత్స ద్వారా దానిని మూసివేశామన్నారు. ఇందుకు ఐదు గంటలు సమయం పట్టేదన్నారు. డివైస్ క్లోజర్ విధానం ద్వారా ఎటువంటి శస్త్రచికిత్స, మత్తు లేకుండా రంధ్రాన్ని మూసివేయవచ్చన్నారు. దీనికి సమయం కూడా తక్కువ పడుతుందన్నారు. శ్వాస తీసుకోవడంలో బాధపడుతూ ప్రకాశం జిల్లాకు చెందిన పాలడుగు శ్రీనివాసరావు(36) ఇటీవల ఆస్పత్రిలో చేరారని, పరీక్షల్లో అతనికి ఆర్ఎస్ఓవీ రంధ్రం ఉందని నిర్ధారించినట్లు చెప్పారు. డివైస్ క్లోజర్ చికిత్స చేసి అతని సమస్య తీర్చినట్లు గోపాలకృష్ణ చెప్పారు. రోగికి ఆరోగ్యశ్రీ పథకంతో ఎన్ఆర్ఐ అకాడమీ ఆఫ్ సైన్సెస్, వాస్కులర్ కాన్సెప్ట్ లిమిటెడ్ సహకారంతో చికిత్స అందించామన్నారు. ఆరోగ్యశ్రీ ద్వారా గుండె జబ్బులకు సంబంధించిన పలు శస్త్రచికిత్సలు నిర్వహించామన్నారు. సమావేశంలో రోగి శ్రీనివాసరావు, కార్డియాలజీ వైద్య బృందం డాక్టర్ ఆర్‌జాన్ సతీష్, డాక్టర్ ఎం.రవిచంద్ర, పీఎస్ఎస్ చౌదరి, సుబ్రతో మండల్, బిజుగోవింద్ తదితరులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న కె.గోపాలకృష్ణ, రోగి శ్రీనివాసరావు (ఎడమ), (ఇన్‌సెట్) డివైస్ క్లోజర్ ద్వారా శస్త్రచికిత్స

# ఎన్ఆర్ఐ ఆస్పత్రిలో అరుదైన చికిత్స

**న్యూస్‌టుడే, విజయవాడ :** గుండెలో ఏర్పడిన రంధ్రాలను ఆపరేషన్ లేకుండా అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో చికిత్స చేసినట్లు ఎన్ఆర్ఐ ఆస్పత్రి హృద్రోగ విభాగపు అధిపతి, ప్రొఫెసర్ కె.గోపాలకృష్ణ తెలిపారు. బుధవారం నగరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ఈ వివరాలు వెల్లడించారు. ప్రకాశం జిల్లా ఒంగోలు మండలానికి చెందిన వెంకట్రావు (36) శ్వాససరిగా ఆడ కపోవడంతో ఆస్పత్రిలో చేరాడు. గుండెలో ప్రమాదకర, అరుదైన రీతిలో రంధ్రా లున్నట్లు ఎంజియోగ్రామ్ ద్వారా వైద్యులు గుర్తించారు. ఇలాంటి వాటికి ఆరోగ్యశ్రీ పథకం వర్తించనందున ఆస్పత్రిలో ఉచితంగా చికిత్స అందించామని గోపాలకృష్ణ పేర్కొన్నారు. బాధితుడికి వినికిడిలోపంతో పాటు దీర్ఘకాలిక ధూమపాన అలవాటు ఉండడంతో మత్తు ఇవ్వకుండా తుంటిలోని రక్తనాళాలను గుండెతో అనుసంధానం చేసి చికిత్స నిర్వహించామన్నారు. ఇందుకోసం బెంగళూరు నుంచి రూ.50వేల విలువైన ప్రత్యేక పరికరం తెప్పించామని పేర్కొన్నారు. బాధితుడు పేదవాడు కావ డంతో చికిత్సకు సంబంధించి డబ్బులు తీసుకోలేదని పేర్కొన్నారు. ఆరోగ్యశ్రీ పథ కంలో తమ ఆసుపత్రిలో ఇప్పటివరకు ప్రమాదకరమైన పరిస్థితుల్లో వచ్చిన రోగు లకు 15 మందికి చికిత్సలు విజయవంతంగా చేశామన్నారు. ఈ కార్యక్రమం జాన్ సతీష్, ఎం.రవిచంద్ర, బిజుగోవింద్ తదితరులు పాల్గొన్నారు.